

ముస్తాబాద్: శ్రీశివకేశవుల ఆలయం వద్ద మహిళల బతుకమ్మ వేడుకలు



ముస్తాబాద్: మోహినికుంటలో..



గంభీరావుపేట: బతుకమ్మ పేర్చుతున్న జెడ్పీటీసీ విజయ



చందుర్తి: బండపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కోనరావుపేట: కనగర్తిలో

సద్దుల సంబరం

"రామ.. రామ.. రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.." అంటూ బతుకమ్మను కీర్తిస్తూ పాడిన పాటలకు మహిళలు చప్పట్లకు అనుగుణంగా పాదాలు కలుపుతూ ఆటపాటలతో సందడి చేశారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తంగేడు, గుమ్మడి, గునుగు, చామంతి, పట్టుకుచ్చులు, పట్నం బంతులు, మందార పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం వేళ గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఒక దగ్గర చేర్చి వాటి చుట్టూ ప్రదక్షిణం చేస్తూ వేడుక చేసుకున్నారు. యువతులు కోలాటాలు, డీజే పాటలతో నృత్యాలు చేశారు. పూల సువాసనలతో గ్రామాలు పూలవనాలను తలపించాయి. అనంతరం గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తూ "పోయిరా గౌరమ్మ.. మళ్లీ రావమ్మా.." అంటూ బతుకమ్మను సాగనంపారు. అనంతరం వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

- సిరిసిల్లఅర్బన్/ముస్తాబాద్/గంభీరావుపేట/బోయినపల్లి/వేములవాడరూరల్/చందుర్తి/వీర్నపల్లి/ఎల్లారెడ్డిపేట/తంగళ్లపల్లి/కోనరావుపేట/వేములవాడఅర్బన్/రుద్రంగి



బోయినపల్లి: కొత్తపేటలో బతుకమ్మలతో యువకులు



సిరిసిల్లఅర్బన్: రగుడులో..



ఎల్లారెడ్డిపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వేములవాడఅర్బన్: గొల్లపల్లిలో..



కోనరావుపేట: మంగళ్లపల్లిలో బతుకమ్మ పేర్చుతున్న మహిళలు



తంగళ్లపల్లిలో..



రుద్రంగి: మానాలలో..



గంభీరావుపేట: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మతో బోయినపల్లి జెడ్పీటీసీ ఉమ



చందుర్తిలో..

దుర్గాదేవీకి ప్రత్యేక అర్చనలు



చందుర్తి: బండపల్లి దుర్గామాత సన్నిధిలో 108 దీపాలతో దీపార్చన



అమ్మవారిని దర్శించుకుంటున్న ఆది శ్రీనివాస్



ముస్తాబాద్‌లో పూజలో పాల్గొన్న భక్తులు

వేములవాడ: వేములవాడ పట్టణంలో దుర్గాభవానీ యూత్, వినాయక యూత్, శివసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకున్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దుర్గామాత అవతారంలో అమ్మవారు భక్తులకు ఆదివారం దర్శనం ఇచ్చారు. ఎంపీపీ శరత్‌రావు ఆయా మండపాలలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

చందుర్తి: మండలంలో బండపల్లి శ్రీవేంకటేశ్వర యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిలో దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి పరామర్శ

వేములవాడ: ఇటీవల మాతృవియోగం పొందిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ఆదివారం పరామర్శించారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జెడ్పీటీసీ భూమయ్య, కథలాపూర్ మండల శాఖ అధ్యక్షుడు గంగాప్రసాద్, రైతు సమితి సభ్యుడు మహేందర్ ఉన్నారు.

వెలమ సంక్షేమ సంఘం కార్యవర్గం

గంభీరావుపేట: వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలకుంట్ల లక్ష్మణ్‌రావు, ఉపాధ్యక్షుడిగా జలపతిరావు, ప్రధాన కార్యదర్శిగా వంశీరావు, సంయుక్త కార్యదర్శిగా నరేందర్‌రావు, కోశాధికారిగా హరీశ్‌రావు, కార్యవర్గసభ్యులుగా రామారావు, అర్జున్‌రావు, సతీశ్‌రావు, ప్రవీణ్‌రావు ఎన్నికయ్యారు.

గ్యారంటీ కార్డులతో గెలుపు

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డులతో ఈ ఎన్నికల్లో గెలుపు ఖాయమని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గౌస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, బండలింగంపల్లి, సింగారం గ్రామాల్లో ఆదివారం పండుగ పూట గడపగడపకు గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారన్నారు. గ్యారంటీ హామీలతో మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి దేవయ్య, పద్మ, శ్రీనివాస్, రాజు నాయక్, బుచ్చాగౌడ్, నాగరాజు, రాములు, పోచయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రోడ్డు ప్రమాదంలో బీజేపీ జిల్లా కార్యదర్శికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పదిర గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో కుడికాలు విరిగింది. బుగ్గారెడ్డి తన ద్విచక్ర వాహనంపై ఆదివారం ఎల్లారెడ్డిపేట నుంచి పదిరకు వెళ్తుండగా బస్టాండ్‌లో వెనుక నుంచి అతివేగంగా వచ్చి మరో ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు. వెంటనే అక్కడున్న వారు బుగ్గారెడ్డిని మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ అస్పత్రికి తరలించారు. బుగ్గారెడ్డిని పలు పార్టీల నాయకులు పరామర్శించారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



ఎస్‌ఐ మారుతి

వేములవాడరూరల్: పండుగలను గ్రామాల్లో పార్టీలకు అతీతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని వేములవాడ రూరల్ ఎస్‌ఐ మారుతి అన్నారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండుగల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరిగినా అందుకు బాధ్యులైన వారికి శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. వేములవాడ రూరల్ మండలంలోని 17 గ్రామాల్లో 16 మంది రౌడీషీటర్లు ఉన్నారని, వారికి ఇప్పటికే కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కొన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు కౌన్సెలింగ్ కూడా ఇవ్వడం జరిగిందని, వట్టెంల గ్రామంలో 15 మందిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ.5 లక్షల పూచీకత్తుపై ఎలాంటి గొడవలు జరిగినా జరిమానా, జైలు శిక్ష కూడా పడుతుందన్నారు. పండుగల సమయంలో కుటుంబసభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని పాత కక్షలతో ఒకరిపై ఒకరు గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'తుల ఉమను గెలిపిస్తాం'

కోనరావుపేట: వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేయనున్న తుల ఉమను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మండల కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గె మల్లేశం అన్నారు. మండలంలోని నిమ్మపల్లిలో తుల ఉమకు మద్దతుగా ఆదివారం ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సత్యం, ఎల్లన్న, తిరుపతయ్య, లింగయ్య, పర్శ రాములు, మహిపాల్, మహేశ్ పాల్గొన్నారు.



బతుకమ్మపై చేతి గుర్తు

ఎల్లారెడ్డిపేట: పూల పండుగ రోజు ఓ అభిమాని తాను పేర్చిన బతుకమ్మపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తును వేయడం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లికి చెందిన ఓ కాంగ్రెస్ పార్టీ అభిమాని బతుకమ్మపై వేసిన చేతి గుర్తు అందరినీ ఆకట్టుకుంది.

వాసవీమాతకు పట్టువస్త్రాల సమర్పణ



వస్త్రాలు సమర్పిస్తున్న ఉప్పుగట్ల హనుమాన్ సంఘ సభ్యులు

వేములవాడ: వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో జరిగే వాసవీమాత కల్యాణోత్సవం సందర్భంగా ఆదివారం ఉప్పుగడ్డకు చెందిన సంఘ సభ్యులంతా డ్రెస్‌కోడ్‌తో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దైత కుమార్, ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి వేణు, కోశాధికారి మంచాల నాగరాజు, కార్యవర్గ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.